VISALANADHRA Phone 5301 ఉదయం ★ ★ Regd No. H 201

విశాలాంధ్ర

702830

సంపుటి 18. సంచిక 175] విజయవాడ 23—9—1968 సోమవారం [4 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దిన పత్రిక 12 పైసలు ఆదివారం సంచిక 15 పైసలు

	మామూలు పద్ధతి		రోకుడ్డాల
సంవత్సరానికి	రు. 44 00	....	రు. 58 00
6 నెలలకు	రు. 22 00	....	రు. 29 00
3 నెలలకు	రు. 11-25	....	రు. 14-50
1 నెలకు	రు. 3-75	....	రు. 5-00

నిరుద్యోగ ఇంజనీర్ల లెక్కల సేకరణ
న్యూఢిల్లీ, సెప్టెంబరు 22
ఇంజనీరింగ్ పట్టభద్రులు. డిప్లొమా పొందినవారు ఎంతమంది నిరుద్యోగులుగా వున్నారో తెలుసుకోవటం ఆదివారం నాడు సర్వే ప్రారంభమైంది.
ఒక యూనీక్ విశ్వవిద్యాలయం మినహా దేశంలోని ఇంజనీరింగ్ కళాశాలల 1965, 1966 సంవత్సరపు రికార్డులను పరిశీలించటమైనది.
యూనీక్ విశ్వవిద్యాలయం సర్వే గత సంవత్సరపు అదికింది

భూమికి దిగిన సోవియట్ అంతరిక్ష నౌక

చంద్రమండల పరిభ్రమణానంతరం: 'టాస్' వార్తా సంస్థ వెల్లడి

హిందూమహాసముద్రంలో ముందు అనుకున్నచోటనే దిగినట్లు ప్రకటన

లక్ష టన్నుల ముతక బియ్యం కై అభ్యర్థన

—కేంద్రానికి రాష్ట్ర మంత్రివర్గంచే

హైదరాబాద్, సెప్టెంబరు 21

ఇతర ఆహార ధాన్యాలతోపాటు ఒక లక్ష టన్నుల ముతక బియ్యం సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని నేడు రాష్ట్ర మంత్రి వర్గం కోరింది.

వర్షాభావ ప్రాంతాల్లో వరుసగా తక్కువ విస్తీర్ణం వరి అయినందువల్ల అన్నపానీయ నిమిత్తం రు 15 కోట్లను మంత్రిమండలి మంజూరు చేసింది.

ఈ సంవత్సరం సంభవించిన వర్షాభావం వల్ల 15.2 లక్షల టన్నుల ఆహారధాన్యాల కొరత రాష్ట్రానికి వుంటుందని అంచనా వేశారు.

నిన్న జిల్లాపాలకుల సమావేశం పరిశీలనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తుండలి రాష్ట్ర రెవెన్యూ, పౌర సరఫరా మంత్రి శ్రీ వి.వి. రాజా నేడు పత్రికల వారికి తెలిపారు. బావులను లోతు చేసేందుకు తక్కువ వడ్డీపై రుణాలు మంజూరు చేస్తామని ఆయన అన్నారు.

ఢిల్లీలో ఇరుగ సున్న రాష్ట్ర ముఖ్య మంత్రులు, ఆహార మంత్రుల సమావేశానికి హాజరయే నిమిత్తం శ్రీ రాజా నేడు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సమావేశంలో ఆహార ధాన్యాల విధానంపై చర్చలు జరుగుతుంది.

రు. 15 కోట్లు కేటాయింపు

ఆంధ్రలో కరువునివారణకు

హైదరాబాదు, సెప్టెంబరు 21

1968 అక్టోబరు - 1969 ఫిబ్రవరి మధ్య కాలంలో కరువు నివారణ పనులకోసం ఆంధ్ర ప్రభుత్వం నేడు రు. 15 కోట్లు కేటాయించింది.

ఇందులో రు. 5 కోట్లు ఈ సంవత్సరం అక్టోబరు, నవంబరు నెలల్లో అన్నపానీయాలు అదికార పత్రికల ఒకటు పత్రికల వారికి తెలియజేశారు.

పోలీసు వ్యవస్థలో సంస్కరణలు

హనుమంతయ్య వెల్లడి

బెంగుళూరు, సెప్టెంబరు 22

పోలీసు వ్యవస్థపై వరకట్నాలు జరిపిన త్వరలోనే సమగ్ర సంస్కరణం తమ ముఖ్యమని. ప్రభుత్వానికి కొన్ని సిఫారసులను చేస్తుందని, పత్రికావిలేకరులతో మాట్లాడుతూ పరిపాలనా సంస్కరణ కమిషన్ చైర్మన్ శ్రీ హనుమంతయ్య తెలియజేశారు.

ఢిల్లీ తదితర ప్రాంతాలలో కేంద్ర సచివాలయ ఉద్యోగులపై ఈ మధ్యకాలంలో పోలీసులు మితిమీరిన దమనకాండను చూసిన వెంటనే, త్వరగా తన సిఫారసులను ప్రభుత్వానికి తెలియజేసేందుకు పరిపాలనా సంస్కరణ కమిషన్ ప్రయత్నిస్తున్నదని ఆయన తెలియజేశారు.

రాష్ట్రపతిని కలుసుకునేందుకు వచ్చిన పరిపాలనా సంస్కరణ కమిషన్ వెళ్లినప్పుడు కర్ణాటకలోని పట్టణాల్లో జరిగిన దాడుల ఘటనలను ఆయన గుర్తుచేశారు. ఎన్ ప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో పరిపాలనా సంస్కరణల కమిషన్ ప్రస్తుతం పనిచేస్తోందని శ్రీ హనుమంతయ్య అన్నారు.

5 లక్షల మంది పవిత్ర స్నానాలు

తిరుపతి, సెప్టెంబరు 22

మార్కండేయ గ్రహణ సందర్భంగా నేడు తిరుపతి తిరుమలలో తిరుగాలలో 5 లక్షల మంది యాత్రికులు పవిత్ర స్నానాలు చేశారు.

చంద్రమండలాన్ని మానవుడు చేరుకునే దశలో ప్రథమ సోపానం అధిగమనం

మాస్కో, సెప్టెంబరు 22

చుట్టుచుట్టూ పరిభ్రమణం జరిపిన అనంతరం సోవియట్ అంతరిక్ష నౌక జోండ్-5 నిన్న హిందూ మహా సముద్రంలో దిగినట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ నేడు తెలిపింది.

చంద్రగ్రహాన్ని మానవుడు చేరుకోనటానికి ప్రథమ సోపానమైన ఈ ఘనకార్యాన్ని సోవియట్ సాధించి మానవ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగినశకాన్ని సృష్టించింది.

ఈ అంతరిక్ష నౌక గత ఆదివారంనాడు ప్రయోగించబడినట్లు, బుధవారంనాడు చంద్రమండల పరిభ్రమణం జరిపి నిన్న హిందూ మహా సముద్రంలో దిగినట్లు టాస్ తెలిపింది.

అంతరిక్ష పరిశోధనలో తనతో పోటీ పడుతున్న అమెరికాను ఈ అద్భుత విజయంతో సోవియట్ యూనియన్ సంవత్సరాల వెనుకకు త్రోసివేయగలిగింది.

సెప్టెంబరు 15 న ప్రయోగించబడిన ఈ నౌక సెప్టెంబరు 18 న చంద్రుణ్ణి చుట్టూ పరిభ్రమించింది.

ఈ అంతరిక్షనౌక అంతకు పరిశోధనలు జరుపుతోందని, ఈ నెల 17 న దీని గమనం మార్చబడిందని ఈనెల 18 న ఈ నౌక చంద్రుణ్ణి చుట్టూ పరిభ్రమించిందని రోగత వెలువరిస్తూ 'టాస్' వార్తాసంస్థ ప్రకటన తెలిపింది.

ఈ నెల 19 న దీని గమనం తిరిగి మార్చబడి భూమికి తిరిగివచ్చటం ప్రారంభించింది. ఈ నెల 21 న దీని వేగం తగ్గించబడింది.

ఈ వ్యోమనౌక భూమి వాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు 7 మైళ్ళ వేగంతో ప్రవేశించిందని బోలోమ్ పరిశోధనాలయ ప్రకటన తెలిపింది.

తొలివార్తలు

బోల్డర్‌డ్యాం, సెప్టెంబరు 21

చంద్రునికి అతిసమీపంలో పరిభ్రమించిన సోవియట్ వ్యోమనౌక "జోండ్ 5" తిరిగి భూమి వాతావరణంలోనికి ప్రవేశించిందని బ్రిటిష్ బోర్డర్ బాంక్ పరిశోధక కేంద్రమువారు నేడు తెలియజేశారు.

పరిశోధన కేంద్ర డైరెక్టర్ బెర్నార్డ్ లోవెల్ ఈ విషయం చెప్పారు.

ఈరోజు ఉదయం వ్యోమనౌక నుండి సంకేతాలు బలహీనపడ్డాయి. అందువల్ల రోదసీనౌక భూమి వాతావరణంలో తిరిగి ప్రవేశించినట్లు మేము భావిస్తున్నామని ఆయన అన్నారు.

అమెరికన్ దౌత్యవేత్త యుద్ధోన్మాదం

పశ్చిమజర్మనీకి లక్షమంది సైన్యాన్ని పంపాలట

బ్రస్సెల్స్ (బెల్జియం), సెప్టెంబరు 21

అమెరికా నేటో దళాలు తక్షణమే లక్షమంది సైనికులను పంపాలని, "జర్మనులు మీరు పైదొరిగేవరకు మేము పైదొంగలం" అని బోలియట్‌ను హెచ్చరించి ప్రముఖ అమెరికా దౌత్యవేత్త జాన్ కెన్నెడ్ పిన్న ఇక్కడ అన్నారు.

జాన్ కెన్నెడ్ రోగమూస్కో, బెల్గ్రేడ్‌లలో అమెరికా రాయబారిగా పని చేశారు. అమెరికా వత్తిడి బలపడుతూ కొలదీ పిన్న అమెరికా ప్రత్యేకంగా కలుగుతున్నారు.

బరోపాలో ప్రాచ్యరీతి రాజ్యాల మధ్య సైనికత ఎల్లప్పుడూ వున్నదని ఆయన అన్నారు. బోలియట్ సహకారం అన్న పదమే లేకున్నారు. బోలియట్ దేశంపట్ల కీర్తి బుద్ధిని జనుగుతున్నారు అని ఆయన ఆరోపించారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఇంకా దృఢమైన వైఖరి అవలంబిస్తున్నారు. బోలియట్ వాయువులను కలుపుకోవాలన్న జాన్సన్ అభిలాషలను ఆయన విమర్శించారు.

ఉథాంట్ సందేశం

యుద్ధాను ముఖ్య మంత్రి అన్నారు రెండు త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని కోరుకుంటున్నారు. బ్యూరాక్రాట్ ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేటి సందేశంలో పేర్కొన్నారు.

16 మంది ఈజిప్టు బెస్తవారి విడుదల

ఇజ్రాయిల్ ప్రభుత్వంచే

టెల్‌అవీవ్, సెప్టెంబరు 22

గతవారంలో సినాయ్ సమీపంలో జరిగిన పర్యటనలోని 18 మంది ఈజిప్టు బెస్తవారిని ఇజ్రాయిల్ విడుదల చేసినట్లు గతరాత్రి ఇక్కడ అధికారులు ప్రకటించారు.

ఈ బెస్తవారిని అవదాద్ రేవుకు తీసుకు వచ్చి వారి వసతులోనే ఎక్కించారు. వారు పోర్టు సయీద్ రేవు వైపుగా తరలిపోయారు.

అవదాద్ రేవు దాటి వచ్చారు ఈ పడవలను ఇజ్రాయిల్ నౌకాదళ గస్తీ పడవలు కాపాడాయి.

వ్యవసాయకార్మికులపై భూస్వాముల కేసులు

వరంగల్ తాలూకా దౌలత్‌నగరంలో

వరంగల్, సెప్టెంబరు 22

వరంగల్ తాలూకా దౌలత్‌నగరం భూస్వామి వసంతరావు, రెడ్లవాడ భూస్వామి జైవీరరావు వ్యవసాయకార్మికులపై జరిపే అఘాయిత్యాలను అండిస్తూ, వారిపై బనాయించే అక్రమ కేసులను ఎత్తివేయవలసిందిగా వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మికసంఘం ఉపాధ్యక్షులు శ్రీ అజ్మీరాటూర్యాదీమాండు చేస్తూ ఇటీవల ఒక ప్రకటన చేశారు.

దాదాపు సంవత్సరం క్రితం వసంతరావు సోదరుడు రెడ్డినెంబు కల్లెర్ శ్రీ ఉప్పర బర్లి ముత్తిరావును బంగ్లా నుండి వసంతరావు వర్గీయులు వెంకట్రాం సర్పంచ్ వగ్గే రాజు సుమారు రు. 30 వేల ఆస్తి దోచుకుపోయారు. ఆ సమయంలో నేను (అజ్మీరాటూర్యా) సాక్ష్యంయిచ్చినందున, వైదూస్వామి అయిన వర్గీయులు మారణంగా వారిపై కక్షగట్టి శ్రీ ఉప్పరబర్లి అనే వ్యక్తిని లేకుండా, ఎక్కడకక్కడ అడ్డుకొట్టడం, హింసించడం, అవమానించడం చెయ్యడం. అక్రమ కేసులు బనాయించటం కార్యక్రమంగా పెట్టుకున్నారు.

అజ్మీరాటంద్రు అనే మా తెగకు చెందిన వ్యవసాయ కార్మికుడు సెప్టెంబరు 9 వ తేదీన గిరిజనాలతో పాటు క్రమం 7 గంటల సమయంలో వసంతరావు జీతగాళ్లు నల్లగొండ శ్రీనివాస్ తీవ్రంగా కొట్టి, వసంతరావు ఇంగాలో 12 వ తేదీవరకు అన్నం పెట్టకుండా చిత్రవధ చేశారు. సెప్టెంబరు 12 సాయంత్రం దీమాండ్ చేసింది. సెప్టెంబరు 12 న రెడ్లనాగ తీసుకువెళ్ళి పేరు వారసులు దొంగిలించినట్లు నేరం ఆరోపించి రెడ్లనాగ భూస్వామి జైవీరరావుతో పోలీసు స్టేషనులో కేసు పెట్టించారు.

వసంతరావు, జైవీరరావుపోలీసుస్టేషనుకు వచ్చి పోలీసు స్టేషనులో సెప్టెంబరు 12 న లాకప్ చేయించారు. సెప్టెంబరు 15 న నేను జామీను ఇచ్చి, తండ్రిని బెయిలుపై విడిపించడం సాయంత్రం వసంతరావు జీతగాళ్ళు అడ్డు చేసి దాడులు జరిపారు. నేనుకాని పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళడం నేను వ్యక్తిగా చూడకుండా సంతరించింది.

తండ్రు, దాసోజు, తోట్యా, భూస్వాముల్యాంపై నేను జనాయించాడు.

కాకి, సెప్టెంబరు 22

కృష్ణాజిల్లా దివిలాలూరు కాకిగ్రామంలో వెంటనే దొరకిపోవట్టి నిమ్మం వసతరావు దెబ్బలు సంపింది. స్థానిక కమ్యూనిస్టులాక డిమాండ్ చేసింది. సెప్టెంబరు 12 న రైతాల సమావేశం జరిగింది.

ఈ నెల 26 న 'పగ సాధింపు చర్యల వ్యతిరేక దినం'

—శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబరు 22

కేంద్ర ప్రభుత్వ పగ సాధింపు చర్యలను ఉద్యోగులు నిబంధనల మేరకే పనిచేయటంద్వారా తిప్పికొట్టగలరని, సెప్టెంబరు 26 న పగ సాధింపు చర్యల వ్యతిరేక దినం జరుపుగలరని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరెడ్డి నేడిక్కడ హెచ్చరించారు.

నేడిక్కడ జరిగిన ఒక విలేకరుల సమావేశంలో ఉద్యోగుల ప్రదర్శనమద్దేశించి ప్రసంగిస్తూ ఆయన సంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయాలను వివరించారు.

ఉద్యమం రెండవదశను - నిరసన పత్రాలను - ఉద్యోగులు నిర్వహించాలని ఆయన ఉద్బోధించారు.

భోజన విరామసమయంలోనూ, పని కాలం తరువాత ప్రభుత్వాలు తమ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరపవలసిందిగా ఉద్యోగులను కార్యాచరణసంఘం ఆదేశించింది.

పోలీసుతుపాకి కాల్పులలో కనీసం 21 మంది మృతి చెందారని శ్రీ సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. సమ్మెలో పాల్గొనని ఉద్యోగులను తిరగబడవద్దని ఆయన ఉద్యోగులను కోరారు.

కార్యాచరణ సమితి నిర్ణయాలు

జాతీయ ప్రాతిపదికపై అవసరం ప్రాతిపదికపై కనీస వేతనం రిమాండ్‌నూ కార్యాచరణ సమితి ఉద్యమం నిర్వహించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్ ఉద్యోగుల అన్ని కేంద్ర కార్మిక సంఘాల సమ్మెకు పిలుపు చేయవలసిందిగా కేంద్ర సంయుక్త కార్యాచరణ సంఘాన్ని ఆంధ్ర ప్రదేశ్ సంయుక్త కార్యాచరణ సంఘం కోరింది.

కేంద్ర కార్యాచరణ సంఘ సమావేశం ఈ నెల 28 న జరుగుతుంది.

ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని కార్మిక సంఘాల సమ్మె త్వరలో ఆరంభమవుతుందని వెడిక్కడ పెట్టిన కార్యాచరణ సంఘ ప్రకటన తెలియజేసింది.

భవిష్యత్ కార్యక్రమం గూర్చి ఉద్యోగులందరినీ ప్రచారం చేసే నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణ సంఘ నాయకులు మర్యాదులు జరగగలరని ఈ ప్రకటన తెలియజేసింది.

మరణించిన వారికి సానుభూతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భంలో పోలీసుల జరిపిన కాల్పులు వలన తుపాకీతో చనిపోయిన వారిపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ కార్యదర్శి రెడ్డిమెన్ యూనియన్ ఒక తీర్మానాన్ని చేసింది.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై అమానుషంగా కాల్పులు జరపడాన్ని మరొక తీర్మానంలో యూనియన్ ఖండించింది. ఢిల్లీ, బిహార్, గౌహతి, ఎలూరు తదితర ప్రాంతాలలో పోలీసులు జరిపిన లాఠీచార్జీలు, కాల్పులు వలన అనేకమంది గాయపడ్డారని ఈ సమావేశం తన తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

భారత్ పోర్టల్ బోర్డు అధికారి

మాస్కో సమావేశానికి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

మాస్కోలో జరుగనున్న ప్రపంచ పోర్టల్ యూనియన్ సమావేశం నుండి సమావేశంలో పాల్గొనేందుకు తంతి తపాలా శాఖ పోర్టు సమ్మెలు శ్రీ ఎం. దయాల్ నేడు మాస్కోకు బయలుదేరి వెళ్ళారు. ప్రపంచ పోర్టల్ యూనియన్‌లో మొత్తం 25 దేశాలకు సభ్యత్వం వున్నది.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక సహాయం, ఎయిడ్ సభ్యులపై దృష్టి. పోర్టుల సత్వీకరణకు ఆధునీకరణ చేయటం మొదలైనవి విషయాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. సమావేశం సెప్టెంబరు 28 తేదీ నుండి ప్రారంభమై అక్టోబరు 5 వ తేదీకి ముగుస్తుంది. తంతి తపాలాశాఖ ఉద్యోగుల సమ్మెవలన శ్రీ దయాల్ అందంగా జరుపుకోవలసి వచ్చింది.

ముడతి శిర విమోచనోద్యమం

బెంగుళూరు, సెప్టెంబరు 22

ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన తమిళ కన్నడిగులు బళ్ళారిజిల్లా కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో కలిసివుండాలని ఎదురుచూస్తున్నారని ఎకరకు ఏ విధమైన సమస్యలు లేవని ప్రారంభిస్తున్నట్లు తెలియజేస్తున్నారు.

ఈ ప్రదేశాలలో నేడు సోమవారం ప్రారంభించి ఆదివారం వరకు 1.5 లక్షల కన్నడీయులు సంతకాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి ఉంటారు.

తాము ప్రారంభిస్తున్న ఉద్యమంలో మహిళలు పాల్గొనేలా తుంగభద్రా కాలువ పక్కన ఇరువైపుల ప్రజలు సమావేశం తమ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక పథకాలపూర్తికి రు. 1,500 కోట్లు

తిరువనంతపురం, సెప్టెంబరు 22

ప్రస్తుతం నిర్మాణంలో వున్న కేంద్రప్రభుత్వ పారిశ్రామిక పథకాలను పూర్తిచేయటానికి సుమారు రు. 1,500 కోట్లు అవసరమని ప్రణాళిక సంఘం భావిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక పథకాలపై ఇంతవరకు రు. 2,500 కోట్లు పెట్టినట్లు పెట్టబడులు పెట్టబడినవి.

అవసరం అవసరమయ్యే రు. 1,500 కోట్లలోనూ ఒక్క బొకారో ఉక్కుకర్మాగారానికే ఇంకా రు. 575.5 కోట్లు అవసరమవుతుంది. ఈ పథకంపై ఇంతవరకు రు. 91.5 కోట్లు అవసరం పెట్టబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక పథకాలపై ఇంతవరకు రు. 87.3 కోట్లు అవసరం పెట్టబడ్డాయి. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమాన ప్రదేశ్‌లో ఎక్కువగా పెట్టాలని రు. 439 కోట్లు పెట్టింది.

తొలగించబడిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలి

భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్

కాల్పులలో మరణించినవారికి నష్టపరిహారం యివ్వాలని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్నారన్న సాకుతో ఉద్యోగాలనుండి తొలగింపబడిన కేంద్ర ప్రభుత్వోద్యోగులనందరిని తిరిగి చేర్చుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ నిన్న డిమాండ్ చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నిన్న ఒక ప్రకటనయిస్తూ సమ్మె సందర్భంగా అరెస్టు గావింపబడిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

పోలీసు కాల్పులకు బలైనవారికి, గాయపడినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. సెప్టెంబరు 19 సమ్మె రాజకీయ ఎత్తుగడ అన్న ఆరోపణను ఖండించింది.

ప్రస్తుత సమస్యలలో అవసర ప్రాతిపదికపై వేతనం అన్న డిమాండ్ అత్యంత ప్రధానమని విన్న కేంద్ర శ్రీమతి ఇందిరాగాంధీ ఎర్రకోట "స్వాతంత్ర్యం"లో కలిగించినట్లు తెలియజేసింది.

కార్మికవర్గానికి తన ప్రకటనలో యిలా మరలా తెలియజేసింది:

"కేంద్ర ప్రభుత్వోద్యోగులకు తోడ్పాటునందించిన ఉద్యమాన్ని నిర్వహించిన వారికి అన్ని పక్షాల యూనియన్‌లలోనూ, అమ్మకపు పార్టీలలోనూ కమ్యూనిస్టు హృదయపూర్వకంగా నమస్కారిస్తుంది. ప్రభుత్వ దమనకాండ నిర్బంధాలను యెదిరించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

పోలీసు కాల్పులకు బలైనవారికి, గాయపడినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. సెప్టెంబరు 19 సమ్మె రాజకీయ ఎత్తుగడ అన్న ఆరోపణను ఖండించింది.

ప్రస్తుత సమస్యలలో అవసర ప్రాతిపదికపై వేతనం అన్న డిమాండ్ అత్యంత ప్రధానమని విన్న కేంద్ర శ్రీమతి ఇందిరాగాంధీ ఎర్రకోట "స్వాతంత్ర్యం"లో కలిగించినట్లు తెలియజేసింది.

కార్మికవర్గానికి తన ప్రకటనలో యిలా మరలా తెలియజేసింది:

"కేంద్ర ప్రభుత్వోద్యోగులకు తోడ్పాటునందించిన ఉద్యమాన్ని నిర్వహించిన వారికి అన్ని పక్షాల యూనియన్‌లలోనూ, అమ్మకపు పార్టీలలోనూ కమ్యూనిస్టు హృదయపూర్వకంగా నమస్కారిస్తుంది. ప్రభుత్వ దమనకాండ నిర్బంధాలను యెదిరించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

పోలీసు కాల్పులకు బలైనవారికి, గాయపడినవారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. సెప్టెంబరు 19 సమ్మె రాజకీయ ఎత్తుగడ అన్న ఆరోపణను ఖండించింది.

ప్రస్తుత సమస్యలలో అవసర ప్రాతిపదికపై వేతనం అన్న డిమాండ్ అత్యంత ప్రధానమని విన్న కేంద్ర శ్రీమతి ఇందిరాగాంధీ ఎర్రకోట "స్వాతంత్ర్యం"లో కలిగించినట్లు తెలియజేసింది.

కార్మికవర్గానికి తన ప్రకటనలో యిలా మరలా తెలియజేసింది:

"కేంద్ర ప్రభుత్వోద్యోగులకు తోడ్పాటునందించిన ఉద్యమాన్ని నిర్వహించిన వారికి అన్ని పక్షాల యూనియన్‌లలోనూ, అమ్మకపు పార్టీలలోనూ కమ్యూనిస్టు హృదయపూర్వకంగా నమస్కారిస్తుంది. ప్రభుత్వ దమనకాండ నిర్బంధాలను యెదిరించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

చెక్‌లో పారాదేశాల జోక్యాన్ని సమర్థించే సోవియట్ గ్రంథం

వేలాది ప్రతుల అమ్మకం

మాస్కో, సెప్టెంబరు 22

హ్యాయ్యాసమేత కోడ్యుగల 'విప్లవ ప్రతిపాదక నిర్ణయం' నుండి జెకోస్లోవేకియా పారాదేశాల సైన్యం జోక్యం సమర్థించినదనే విషయాన్ని ఉదాహరించే పాత్రికేయుడొకరు ఒక గ్రంథాన్ని నిన్న సోవియట్ ప్రభుత్వం ఎత్తివేసింది.

జెకోస్లోవేకియా సంక్షోభమను అన్న పేరుగల సుమారు 181 పేజీల గ్రంథం ప్రతులు మాస్కోలో పుస్తక విక్రయశాలలో అమ్మకానికి పెట్టిన కొద్ది గంటల్లోనే అమ్ముడయిపోయాయి.

ఈ గ్రంథం మొత్తం 3 లక్షల ప్రతులు అచ్చు వేయబడ్డాయి. ఇదివరలో గ్రంథం ఇచ్చిన ప్రతులు ముద్రించ బడలేదు. ఇదే వరకు పాఠకులకు సోవియట్ వారికే మాత్రమే ఈ గ్రంథాన్ని ప్రచురించారు. వారికిచ్చే గ్రంథంలో ప్రచురించబడలేదు

విశాలాంధ్ర

1968, సెప్టెంబరు 23 సోమవారం

నిర్బంధ విధానం ఉద్యోగుల ఉద్యమాన్ని అణచటం కల్ల!

ప్రభుత్వోద్యోగులే ప్రభుత్వంమీద సమ్మె చేయవలసి రావడం చాలా అసాధారణ విషయం. ఈ అసాధారణమైన విషయమే నేడు మన దేశంలో జరిగింది.

తన తాబేదారుల విశ్వాసాన్ని కూడా తాను కోల్పోయిన వాస్తవాన్ని గుర్తించి, తన విధానాలలో లోపాల్ని సరిదిద్దుకోడానికి బదులు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలతో వారి ఆందోళనను అణచివేయడానికే నిర్ణయించుకొన్నట్లు కనబడుతుంది. కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల కమిటీ, ఉపసంఘాని, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ అధ్యక్షతను సమావేశమై అర్థినెన్సు ప్రకారం తీసుకోవలసిన కఠినచర్యలను తీసుకోకుండా వదిలేదిలేదనీ ఈ నిర్ణయానికి ఇక తిరుగులేదని ప్రకటించింది.

దేశమంతటా తాత్కాలిక ఉద్యోగుల తొలగింపులు, శాశ్వత ఉద్యోగుల సర్వీసు నిలుపుదల, అరెస్టు అయినవారి సస్పెన్షన్ మొదలైన పగసాధింపు చర్యలు ప్రారంభమైనాయి.

అన్నిటికంటే తీవ్ర ప్రతీకార చర్యగా ప్రభుత్వ రంగంలో బృహత్తరమైన సంస్థ అఖిల భారత తంతితపాలా ఉద్యోగుల సమ్మెకు, పౌర విమానయాన శాఖలోని మరికొన్ని సంఘాలకు రికగ్నిషన్ ఉపసంహరించి వారికిక సంప్రతింపులలో పాల్గొనే హక్కును ప్రభుత్వం రద్దుచేసింది.

అంతేకాదు, శ్రీ మొరార్జీ దేశాయ్ శ్రీ చవాన్‌గార్ల "దురంధరత్వం" వల్ల కాబోలు-కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల కమిటీ మరొక అడుగు ముందుకు వేసి - ఇంకా అరెస్టు కాని ఉద్యోగుల నాయకులను, ముఖ్య కార్యకర్తలను సమ్మెకు ప్రోత్సహించారన్న సాకుతో పోలీసులకు అప్పజెప్పవలసిందిగా అన్ని మంత్రిత్వ శాఖలకు ఆదేశించింది.

ఈ ధోరణి అంతా చూస్తే ప్రభుత్వానికి సమ్మె తరువాతనైనా విజ్ఞతతో వ్యవహరించాలన్న యోచనలేదనీ, నిర్బంధ విధానంలో ఉద్యోగుల ఉద్యమాన్ని అణచివేయడానికివారిపై "యుద్ధ ప్రకటన"కే సంసిద్ధమైందనీ స్పష్టం.

ఉద్యోగుల ఆందోళనకు మూల కారణాలు ధరల పెరుగుదల; తత్పర్యవసానంగా వారి నిజ వేతనాలు ఎప్పటికప్పుడు తరిగిపోయి, కొనుగోలు శక్తి పడిపోయి అనాటి కానాడు అధోగతి పాలవుతూన్న జీవన ప్రమాణాలే.

దేశం స్వాతంత్ర్యంపొంది, జాతీయ ప్రభుత్వం అంటూ ఏర్పడిన తరువాత ఈ 20 సంవత్సరాలలోను రూపాయి విలువ మూడువంతులు తరిగిపోయింది. నాటి రూపాయి విలువ నేడు పావలాకూడా లేదు. అందుచే స్థిరాదాయాలు కలవారందరి బ్రతుకులు దినదిన గండంగా తయారైనాయి. కనీస జీవితావసరాలు కూడా నేడు వారికి సమకూరడం లేదు.

"ధరలనైనా తగ్గించండి వేతనాలనైనా పెంచండి" అన్నది నేడు దేశంలో బయలుదేరిన ఆందోళనోద్యమాల నినాదమైంది. అవసరాల ప్రాతిపదికపై వేతనం యివ్వాలనీ, అధికధరల ఎలా వెన్నును మూలవేతనంతో కలిపివేయాలనీ, ధరల పెరుగుదలను ఎప్పటికప్పుడు పరిహరించాలనీ ఈ ఉద్యమ ప్రధానకోర్కెలు.

ఈ ప్రధాన కోర్కెలతోనే నేడు కేంద్ర ఉద్యోగులు సమ్మె చేశారు. కేంద్ర ఉద్యోగులేకాదు. లోగడ వివిధ రాష్ట్రాల ప్రభుత్వోద్యోగులు సమ్మెలు జరిపారు. వివిధ ప్రభుత్వ సంస్థలలోని, ప్రైవేటు సంస్థలలోని కార్మికులు సమ్మెలు చేశారు, ఉపాధ్యాయులు సమ్మె చేశారు. బ్యాంకు ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు వీరు వారు అనడం ఎందుకు దేశంలో స్థిరాదాయాలుగల కోటాను కోట్ల శ్రామికులు, మధ్య తరగతి ఉద్యోగులు, ఒకే ఒక నినాదంతో దేశవ్యాపితంగా ఆందోళన చేస్తున్నారు.

అందుచే "ధరలు తగ్గించండి లేదా వేతనాలు పెంచండి" అన్నది ఒక్క కేంద్రోద్యోగుల నినాదమేకాదు. అదొక జాతీయ నినాదంగా మారింది. జాతీయోద్యమస్థాయి నందుకొంది.

కనుక కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఆందోళనను క్రమశిక్షణా చర్యల కత్తి ఝుళిపింపులతో అణచివేదామని కేంద్రప్రభుత్వంభావిస్తే ఈ "యుద్ధ ప్రకటన" కేంద్ర ప్రభుత్వోద్యోగులమీదనే కాదనీ, అది తమమీద కూడా యుద్ధ ప్రకటనగానే దేశంలోని కోటానుకోట్ల శ్రామిక, మధ్యతరగతి ప్రజలు ఎంచుతారనీ వారు తెలుసుకోవడం మంచిది.

20 సంవత్సరాల కాలంలో ఈ ప్రభుత్వం ధరలను ఎందుకు స్థిరీకరించ లేకపోయిందో, ధరల వ్యవస్థ ప్రభుత్వ అదుపులో లేకుండా ఎందుకు ఉంటున్నదో, ఈ ధరవరలను నిజంగా ఎవరు శాసిస్తున్నారో ప్రజలకు, ముఖ్యంగా విద్యాధికులైన ఉద్యోగులకు తెలియదని ప్రభుత్వం అనుకుంటున్నదా?

ధరలను నిత్యం పెంచివేసి, స్టాక్ మార్కెట్ల ద్వారా, చట్టా వ్యాపారం ద్వారా, ద్రవ్యోల్బణం ద్వారా, "బ్యాంక్ మనీ," "బాక్ మనీ" చిద్విలాసాల ద్వారా ఎవరు నిజంగా దేశార్థిక వ్యవస్థను తమ గుప్పిటలో పెట్టుకొని నడిపించుకున్నారో నేటి పాలకవర్గం ఎవరి కనుసన్నల ప్రకారం నడుస్తున్నదో దేశ ప్రజలకు ఉద్యోగులకు తెలియని బ్రహ్మరహస్యమా?

మొరార్జీదేశాయ్ కుమార రత్నం కాంతిదేశాయ్ అనతి కాలంలోనే కోట్లరూపాయలు ఎక్కడినుండి వచ్చాయో, కాంగ్రెస్ పాలకులకు దేశంలోని స్వార్థపర వర్గాలకు మధ్యవున్న అనిశాభాన సంబంధం ఏమిటో దాచేస్తే దాగే సత్యమా?

ఉద్యోగులపై నిర్బంధకాండద్వారా ప్రభుత్వం తన ప్రతిష్ఠను కాపాడుకోదలచిందా? స్వార్థపర వర్గాలకు దాసోహం అనడం ద్వారా ఈ ప్రభుత్వ ప్రతిష్ఠ ప్రజాదృష్టిలో ఏనాడో మట్టిపాలైంది.

అందుచే ప్రభుత్వం తమ నిర్బంధకాండద్వారా ఉద్యోగుల ఆందోళనను ఒక్కనాటికి అణచలేదు. సరికదా ఈ నిర్బంధ విధానం ద్వారా వారిని మరింత సంఘటితమయ్యేటట్లు, చైతన్యవంతులయ్యేటట్లు మాత్రమే చేయగలదు. ఉద్యోగులమధ్య, శ్రామిక ప్రజల మధ్య ఎక్కాడ్డి అంతరంవున్నదానినితొలగించుతుంది. దోపిడీవర్గ ప్రయోజనాల రక్షణకోసం ప్రభుత్వ నిరంకుశ యంత్రాంగం వినియోగపడటంలో కారీరక శ్రమచేసే కార్మికులనీ మేధోశ్రమచేసే విద్యాధికులనీ విదక్షణ చూపదన్న గుర్తింపును ఉద్యోగులలో కల్గించిమున్నెన్నడూ లేనంత ఐక్యతను ఉభయుల మధ్య కల్గించుతుంది.

సమ్మె సందర్భంలో పాలకవర్గ తుపాలకులకు అహుతి అయిన ఉద్యోగి మృతవీరులవల్ల దేశవ్యాపితంగా ఉద్యోగులలో ఒకవైపు గాఢ సానుభూతం, ప్రభుత్వ కిరాతకత్వానికి ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి.

క్రమశిక్షణా చర్యల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులపై చేసిన యుద్ధప్రకటనకుఉద్యోగుల జనాబుమాత్రా ప్రారంభమైంది. నిబంధనల మేరకే మా ఉద్యమాన్ని సర్వత్రా ఉద్యోగులు మొదలు పెట్టారు. ఇంకా అనేక రూపాలలో వుద్యోగులు ఈ నిర్బంధకాండను ప్రతిఘటించుతారు.

ఉద్యోగుల పోరాటం తమ పోరాటంగా భావించే భారత శ్రామికవర్గం, ప్రజాసామాన్యం ప్రేక్షకుల్లా చూస్తూ వూరుకోరు. దేశమంతటా పెల్లుబుకుతున్న సంఘీభావ ప్రదర్శనలు రేపటి ప్రదర్శనలు చెలరేగు మానవు. ప్రభుత్వ నిర్బంధ విధానానికి దేశవ్యాపిత ప్రజావ్యతిరేకతకు తప్పదు!

కేరళ ప్రభుత్వ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు

శ్రీ నంబూద్రిపాద్ స్పష్టీకరణ

తిరువనంతపురం, సెప్టెంబరు 22

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సమ్మెకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం యిచ్చిన ఆదేశాలను అమలు పరచడంపై కేరళ ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

న్యూఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకు ఇయలు దేరేముందు విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన యీ విషయం చెప్పారు.

అత్యవసర సర్వీసుల నిర్వహణ కింద అవసరమైన చర్యలు తీసుకోవలసివస్తుందా అని సెప్టెంబరు 18 న రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియచేయడం, అంతకుముందు తీసుకొన్న వైఖరికి వ్యతిరేకమనడం పొరపాటు అని అన్నారు.

అరెస్టులతో సహా జరిగిన యితర చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ప్రత్యేక సర్క్యులర్లు ఆదేశం యివ్వాలన్న మార్గాన్ని అనుసరించగూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని స్పష్టం చేయవలసిన్నదని అనుకున్నారు.

ఈ పరిస్థితులలో ఇది అవసరంగాదని ప్రభుత్వం భావించింది. మేము యీ ఆదేశాలను జిల్లా అధికారులకు తెలియ చేయలేదు. మా పోలీసు దళాలను అప్రమత్తతలో వుంచాము.

శాంతిభద్రతల విషయంలో ఢిల్లీలాంటి చోట్ల పరిస్థితిని పరిశీలించి చూడగా మాదార్యత అందుకై తగు జాగ్రత్తలు తీసుకున్నాం. సమ్మెలో పాల్గొనటమే వారినందరినీ అరెస్టు చేసి కేసులుపెట్టడం అవసరం అని మేము భావించ లేదు. ఈ విషయమే కేంద్రానికి చెప్పాం," అని అన్నారు.

యు. పి. లో 1100 మంది ఉద్యోగుల తొలగింపు

సెలవు పెట్టినవారికికూడా తప్పని స్థితి

లక్నో, సెప్టెంబరు 22

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొన్న నేరానికి ఉత్తర ప్రదేశ్ సర్కిల్ తంతితపాలా శాఖలో నిన్నటివరకు 11 వందల మందికిపైగా తపాలా, ఆర్. ఎం. ఎస్. టెలిగ్రాఫ్ ట్రాఫిక్, టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్, టెలిఫోన్ ఉద్యోగులను తొలగింపు ఉత్తర్వులు, సస్పెన్షన్ ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి.

పై అంశాలను అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలిపారు.

రాష్ట్రంలో ఈ శాఖలో మొత్తం 145 మందికి పైగా ఉద్యోగులు అరెస్టు చేయబడ్డారు.

ఆ రోజున కలవు పెట్టిన వారికికూడా నోటీసులు ఇవ్వబడ్డాయి.

తక్షణం ఉద్యోగంనుండి తొలగింపబడిన వారి సంఖ్య 24.

1085 మందికి ఒకనెల తొలగింపు నోటీసులు ఇవ్వబడ్డాయి. మిగతావారికి సస్పెండ్ చేయటం జరిగినది.

అరెస్టయిన సర్వెంట్ ఉద్యోగులు 102 మందిని సస్పెండ్ చేయడం జరిగిందని మిగతావారందరూ తాత్కాలిక ఉద్యోగులని అధికార ప్రతినిధి తెలిపారు.

ఉత్తర రైల్వేకు చెందిన 40 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయడం జరిగిందని రైల్వే ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఢిల్లీలో విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా సెప్టెంబరు 18, 19 తేదీలలో ఇక్కడ అరెస్టయిన దాదాపు 2,500 మంది ఉద్యోగుల విచారణ నేడిక్కడ సెంట్రల్ జైల్లో జరుగనున్నది.

ఉద్యోగుల తరపున శ్రీయుతులు వి. కె. కృష్ణమేనన్, ఎమ్. ఎస్. రామమూర్తి, ఆర్. కె. గార్గ్, డి. పి. సిన్హా, సురేంద్ర మదన్‌లాల్ తదితర న్యాయవాదులతో ఏర్పడిన ఢిఫెన్స్ కౌన్సిల్ వాదిస్తున్నది.

14 మంది మేజిస్ట్రేట్లతో ప్రారంభిక విచారణ జరుపుతున్నారు. దాదాపు ఉద్యోగులందరూ బెయిలు మీద నేడే విడుదల కావచ్చునని భావించబడుతున్నది.

గ్రామీణ బ్యాంకుల పరిశీలన కమిటీ

రెండు మూడు మాసాల్లో నివేదిక సమర్పించే సూచన

శ్రీనగర్, సెప్టెంబరు 22

దేశంలోని గ్రామీణ బ్యాంకుల గురించి, వాణిజ్య బ్యాంకులతో వీటి సంబంధం గురించి, గ్రామీణ బ్యాంకుల పరిశీలన కమిటీ సర్వేక్షణ జరుపుతున్నదనీ, తన నివేదికను మూడు, నాలుగు మాసాల్లో సమర్పిస్తుందనీ కమిటీ చైర్మన్ శ్రీ వి. వెంకటప్పయ్య నిన్న ఇక్కడ అన్నారు.

కలకత్తా వద్ద రైలు ప్రమాదం

నలుగురి మృతి: 6 మందికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 22

ఇక్కడకు 60 కిలోమీటర్ల దూరంలో వున్న డైమండ్ హార్బర్ రైల్వేస్టేషన్‌వద్ద నిన్న ఒక రైలు ప్రమాదం జరిగి, నలుగురు దుర్మరణం పాలయ్యారు. మరి 6 మంది గాయపడ్డారు. అందులో యిద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

బొంబాయిలో భవనం కూలి 5 గురు మృతి

9 మందికి గాయాలు

బొంబాయి, సెప్టెంబరు 22

మధ్య బొంబాయిలో నిన్న సాయంత్రం 4 అంతస్తుల భవనంలోని ఒక భాగం కూలిపోయినందువల్ల 5 గురు మరణించారు. మరి తొమ్మిదిమంది గాయపడ్డారు.

మృతిచెందిన వారిలో 4 గురు పిల్లలు, ఒక స్త్రీ వున్నారు. గాయపడినవారు అస్పత్రిలో చేర్చబడ్డారు.

ఇంద్రప్రస్థభవనానికి 'అర్జున్ సింగ్ పేరు'

పోలీసుల దౌష్ట్యానికి బలైన వీరుడు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ఢిల్లీలో పోలీసుల దౌర్జన్యానికి బలి అయిన అర్జున్‌సింగ్ పేరును ఢిల్లీ పి. డబ్ల్యు. డి కార్యాలయం ఉన్న అజమఖాన్ రోడ్డు ఇంద్రప్రస్థ భవనానికి పెట్టాల్సిందిగా కేంద్ర పి. డబ్ల్యు. శాఖ నిన్న డిమాండ్ చేసింది.

ఈ విధమైన తీర్మానాన్ని వేలాది మంది ఉద్యోగులు అర్జున్‌సింగ్ సంస్మరణార్థం నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ ఆమోదించారు. ఈ తీర్మానం హోసింగ్ సహాయ మంత్రి శ్రీ జగన్నాథరావుకు, హోం మంత్రికి, సెక్రటరీ అధికార్ల సంఘం అందజేసింది.

ఆకలికి తాళలేక ఆత్మహత్య

పొదిలిలో దుర్ఘటన

నెల్లూరు, సెప్టెంబరు 22

నెల్లూరుజిల్లా పొదిలిలో గంగారం పకీర్ సాహెబ్ అనేవాడు తట్టుకోలేక ఈ నెల 16 న ఆత్మహత్య చేసుకున్నారు.

ఇతనికి ముగ్గురు పిల్లలు భార్యకలదు. చాలా రోజుల నుండి రోగి బాధపడుతూ వస్తుండేవాడు. (పి. టి.)

కంబాలపాడులో అగ్నిప్రమాదం

నెల్లూరు, సెప్టెంబరు 22

నెల్లూరు జిల్లా పొదిలి సంతపేట సమీపంలోని కంబాలపాడు గ్రామంలో ఈ నెల 17 వ తేదీ వుదయం సంభవించిన అగ్నిప్రమాదంలో 27 గృహాలు భస్మమైపోయాయి.

శ్రీ ఎస్. కాశీ రెడ్డి తమకుడు మందలాడ్డు వలికి సహకరించాడు.

పొదిలి తహసీల్దారు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు సిబ్బందితో వెళ్ళి అగ్నిబాధితులకు సహాయ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మైసూరులో కరువు నివారణ పథకాలు

రు. 63 లక్షల మంజూరు

బెంగాం, సెప్టెంబరు 22

బెంగాం డివిజన్‌లోని, బెల్గామ్, ధీంపూర్ ధార్వార్ జిల్లాలోని కరువు ప్రాంతాలకు సహాయ కార్యక్రమాల నిమిత్తం మైసూర్ ప్రభుత్వంకు 63.53 లక్షల మంజూరు చేసింది.

చక్కెరపై పాక్షిక కంట్రోలు: రాష్ట్ర ప్రభుత్వ విముఖత

హైదరాబాదు సెప్టెంబరు 22

చక్కెరపై పాక్షిక కంట్రోలు విధించేందు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూనే వుంటుందని నేడు ఇక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది.

కంట్రోల్ ధరకు, బహిరంగ మార్కెటు ధర గల వివిధ వ్యత్యాసాలవల్ల దళారీలు దాదాపు చాలా ఇబ్బందులకుగురిఅవుతున్నారని తెలుపుతూ ఒకవేళ పాక్షిక కంట్రోల్ విధానమే కొనసాగితే ధరలలోవున్న వ్యత్యాసాన్ని తగ్గించాలని ప్రభుత్వం నోక్కి చెబుతుందని భావించబడుతుంది.

కేంద్రవిధానం

అక్టోబరు నుండి ప్రారంభమయే చక్కెర దుర్భిక్షమవల్ల కేంద్రం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదని నేడు ఢిల్లీలో అధికార ప్రతినిధి తెలిపారు.

రేపు ఇక్కడ సమావేశమయే రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం యొక్క నిర్ణయాల అనంతరం కేంద్రం తన నిర్ణయాలను ప్రకటిస్తుందని తెలియవచ్చింది.

కేంద్ర ఆహార మంత్రి చక్కెరపై పూర్తిగా కంట్రోలు ఎత్తివేయాలనే ఆలోచనలో వున్నారని వత్తిళ్లలో వచ్చిన వార్తలు నిరాధారమని అధికార ప్రతినిధి అన్నారు.

వచ్చే సంవత్సరం చక్కెర ఉత్పత్తి సుమారు లక్షల టన్నులు వుంటుందని, ఇది అత్యంత చక్కెర దిగుమతి అయిన సంవత్సరంలో జరిగిన ఉత్పత్తికన్న రెండు లక్షల టన్నులు అధికమని ముఖ్యమంత్రులు అభిప్రాయం ప్రకటిస్తారని తెలియవచ్చింది.

రాజస్థాన్‌లో పాలిటెక్నిక్‌ల మూసివేత

జైపూర్, సెప్టెంబరు 22

రాజస్థాన్‌లోని పాలిటెక్నిక్‌కళాశాలల్ని మూసివేయాలని, సిబ్బందిని తొలగించ నట్లు సాంకేతిక విద్యా డైరెక్టర్ సర్క్యులర్ ద్వారా నిన్న ఇక్కడకు తెలియ వచ్చింది.

విద్యార్థులు కొనసాగిస్తున్న సమ్మె దృష్ట్యా యీ చర్య తైలానందం వచ్చినదని, ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. పరిస్థితులు మరలా మామూలైన తర్వాతనే పాలిటెక్నిక్ కళాశాలలు తెరవబడతాయనీ అందులో తెలియచేయబడింది.

సేలం తపాలా ఉద్యోగుల 2 గంటల నిరసన

సేలం, సెప్టెంబరు 22

సెప్టెంబరు 18 న సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు సిబ్బంది సర్వీసుల తొలగింపు నోటీసులకు నిరసనగా సేలం ప్రధాన తపాలాఆఫీసు ఉద్యోగులు దాదాపు 100 మంది నిన్న రెండు గంటలపాటు పనిజేశారు కాలేదు.

నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు.

11 వేల ఎకరాల అస్సాం అటవీ భూమి నాగాల స్వాధీనం

షిల్లాంగ్, సెప్టెంబరు 21

11,520 ఎకరాల అస్సాం అటవీ భూమిని నాగాలు స్వాధీనం చేసుకున్నారని ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చారిహో నేటి శాసనసభలో వెల్లడించారు.

బ్రిటన్ విదేశాంగ మంత్రితో ప్రధాని చర్చలు

లండన్, సెప్టెంబరు 22

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి న్యూయార్క్ వెళ్లు హీత్రో విమానాశ్రయం వద్ద ఆగి, బ్రిటన్ విదేశాంగ మంత్రి శ్రీ మైకేల్ స్టువార్ట్‌తో ఒక అరగంటపాటు నేడు చర్చలు జరిపారు.

ఎఐసిసి సమావేశం నవంబరులోనే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

నవంబరు 5, 6 తేదీలలోనే గోవాలో ఎఐసిసి సమావేశం జరుగుతుందని శ్రీ నిజలింగప్ప నిన్న స్పష్టీకరించారు.

బెంగాల్ మధ్యంతర ఎన్నికలు నవంబరు 17 న జరుగబోతున్న దృష్ట్యా సమావేశం వాయిదా వేయవచ్చునని కొంత మంది పార్టీ వర్గాలు ఊహించినట్లు అయితే గోవా కాంగ్రెస్ వారు ఏర్పాట్లను అప్పుడే ప్రారంభించి ఉన్నందున వాయిదా వేయబోవటి అయన అన్నారు.

పి. యల్. 480 ధాన్యాలకోసం మొరార్జీ యాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

వాషింగ్టన్‌కు లండను మీదుగా పోవు వారం నాడిక్కడ నుండి బయలుదేరబోతున్న భారత ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, యీ సంవత్సరాంతంలోగా పి. యల్. 480 పథకం క్రింద తింటగింజ లెన్ని దిగుమతి చెయ్యాలన్న విషయం గురించి అక్కడ అమెరికా అధికారులతో చర్చిస్తారని తెలుస్తోంది.

ఈ ఏడాది మొత్తం దిగుమతి కావలసిన 75 లక్షల టన్నుల తింటగింజల్లోనూ జూన్ మాసాంతానికి 37 లక్షల టన్నులు దిగుమతి చేసుకోబడ్డాయని తెలుస్తోంది.

రాష్ట్రాలకు కేంద్రం యిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలంటే, అవసర నిల్వలు సరిపోనంతగా చూడాలంటే పి. యల్. పథకం క్రింద 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసివుంది.

ఆంధ్ర, మైసూరు రాష్ట్రాల్లో అనావృష్టి దాపరించినా దేశం మొత్తంమీద ఆహార ధాన్యాల ఉత్పత్తి యీ సంవత్సరం సంతృప్తికరంగా ఉంటుంది.

మరకధాన్యాల విషయంలో రాజస్థాన్ గుజరాత్‌లలో ఈ ఏడు సందడు దెబ్బతిన్నాయి. అయితే వాటినష్టం సరిపుచ్చుటానికి తేలేదు.

ఈలోగా అరవ నిధానాన్ని నిర్ణయించేందుకుగాను రాష్ట్రాల ముఖ్యమంత్రులిక్కడ సోమవారంనాడు సమావేశమవుతున్నారు.

క్వాంగ్సీ ఘర్షణల్లో 50 వేల మంది మృతి

హాంకాంగ్, సెప్టెంబరు 21

చైనాలోని క్వాంగ్సీ రాష్ట్రంలో ఘర్షణల వల్ల 50000 పైగా గల మనుషులు మరణించారనీ రెడ్‌గార్డ్ పత్రిక తెలిపింది.

క్వాంగ్సీ రాష్ట్రమే ఉత్తర వియత్నాం సరిహద్దున వున్నది.

గత డిసెంబరు నుండి ఈ సంవత్సరం సెప్టెంబరు మాసాంతంవరకు క్వాంగ్సీ రాష్ట్రంలోని 88 అధికార సంస్థలలో 68 సంస్థలను బలవంతంగా అదుపులోనికి తెచ్చుకొని విప్లవ ప్రతిఘాతక శక్తులను తుద ముట్టించామని రెడ్‌గార్డ్ పత్రిక పేర్కొన్నది.

అన్నాదురైకి రెండవ పర్యాయం శస్త్ర చికిత్స

న్యూయార్క్, సెప్టెంబరు 21

న్యూయార్క్ సెంట్రల్ ఆస్పత్రిలో అన్ని వాహకరోగి కాన్సర్‌కు శస్త్ర చికిత్స పొందిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై రెండవ శస్త్ర చికిత్స నుండి కోలుకుంటూ బాగా వున్నారు.

ఆయన బాగా వున్నాడ అని ఆస్పత్రి ప్రతినిధి ఒకరు చెప్పారు.

అంతకు ముందు వారం క్రితం శస్త్ర చికిత్స పొందిన శ్రీ అన్నాదురై గత సోమవారం నాడు రెండవ పర్యాయం శస్త్ర చికిత్స పొందారు.

కొరియాలో మరో యుద్ధానికి అమెరికా యత్నం: ఉత్తర కొరియా విమర్శ

హాంకాంగ్, సెప్టెంబరు 22

కొరియాలో మరో యుద్ధం తెచ్చిపెట్టడానికి అమెరికా ప్రయత్నించు తున్నదని ఉత్తర కొరియా నిన్న విమర్శించింది.

ప్యాంగాంగ్‌లో ఉత్తర కొరియా ప్రభుత్వం నేడొక ప్రకటనయిస్తూ జపానులోఅమెరికా గూఢచారిసంస్థ వ్యూహంలో పట్టుబడిన అనంతరం నుండి అమెరికా కవ్వింపు చర్యలు జరుపుతున్నదని తెలిపింది.

కొరియాలో ఏ నిమిషాన్నైనా యుద్ధం సంభవించే పరిస్థితి అమెరికా సృష్టించిందని విమర్శించింది.

ప్రకటన పూర్తిరూపాన్ని ఉత్తరకొరియా సెంట్రల్ న్యూస్ ఏజన్సీ విడుదల చేసింది.

కొరియా ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రభుత్వ ఓరిమి ప్రభుత్వంవల్లనే కొరియాలో శాంతి పరిరక్షించబడిందని తెలిపింది.

జపాన సమరర్ అ సెంట్రల్లో ప్రతి సంవత్సరం కొరియా సమస్యను లేవనెత్తాన్ని అంగీకరించింది.

తన పరిధిలోని చర్చలో పాల్గొనేటట్లు సంఘ చేస్తే కొరియాసమస్యకే పరిష్కారాన్ని ఉత్తర కొరియా గుర్తించడని తెలిపింది.

కొరియా ఏకీకరణ, దానికి సంబంధించిన యితర వ్యవస్థలాలు కొరియా ప్రజలే నిర్ణయించవలసి వుంటుంది. తమ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనే హక్కు యితరులకు లేదని తెలిపింది.

దక్షిణకొరియానుండి అమెరికా తన సైన్యాలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తుంది.

కొరియా ఏకీకరణకు యిది ప్రధాన ప్రతిబంధకంగా వున్నదని తెలిపింది.

పెట్టుబడిదారీ దేశాలకు శ్రీ మొరార్జీ యాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ బ్రిటన్, అమెరికా దేశాలకు వెళ్ళబోతున్నారు. ఆయన లండన్‌కు వచ్చే రోజు (సెప్టెంబరు 25, 26, తేదీలలో) జరిగే కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల సహకారగుర్తున్నారు.

శ్రీ దేశాయ్ సోమవారంనాడు లండన్‌కు వెళుతున్నారు. అక్కడనుండి ఆయన అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల సమావేశాల్లో పాల్గొనటానికి వాషింగ్టన్ వెళుతున్నారు. వాషింగ్టన్‌లో అమెరికా ఆర్థికమంత్రి శ్రీ పాండర్‌తోను, డీన్‌రస్క్‌తోను, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధుల అధ్యక్షులు మెక్‌నమారాతో సంప్రదింపులు జరుపుతారు.

కామన్‌వెల్త్ దేశాల ఆర్థిక మంత్రులతో, అంతర్జాతీయ ఆర్థిక స్థితిగతుల్ని, ప్రపంచ ఆర్థిక పరిస్థితిని, పైపింగ్ సమస్యల్ని చర్చిస్తుంది.

ఉద్యోగులపై కేంద్రప్రభుత్వం "యుద్ధప్రకటన"

ప్రతీకారచర్యలు తీసుకోడానికే మంత్రివర్గ ఉపసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

సమ్మె అనంతరమైనా ఉద్యోగుల న్యాయసమ్మతమైన కోర్కెలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికిబదులు వారిపై కత్తిగట్టి "యుద్ధం" చేయడానికే ప్రభుత్వం నిశ్చయించింది. కేంద్రమంత్రివర్గ అంతరంగిక వ్యవహారాలఉపసంఘం శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన నిన్న సమావేశమై అర్థినెన్సుప్రకారం ఉద్యోగులపై కఠినచర్యలు తీసుకోవలసిందేనని, ఇది తిరుగులేని నిర్ణయమనీ ప్రకటించింది

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలేగాక సమ్మెను ప్రోత్సహించారనే సాకుతో ఇంకా అరెస్టుచేయబడని ఉద్యోగుల సంఘ నాయకులను, ముఖ్య కార్యకర్తలను పోలీసులకు అప్పగించవలసిందిగా వివిధ ప్రభుత్వశాఖలకు ఈ ఉపసంఘం ఆదేశించింది.

తంతి - తపాలా ఉద్యోగుల సంఘానికి గుర్తింపును, అదేవిధంగా పౌర విమానయాన శాఖలోని కొన్ని ఉద్యోగుల సంఘాల రికగ్నిషన్‌ను ప్రభుత్వం రద్దుచేసింది.

సమ్మె సందర్భంగా అరెస్టు అయిన ఉద్యోగులను సస్పెన్షన్‌లో వుంచాలని ఉప సంఘం నిర్ణయించింది. కేసులో వారు దోషులుగా నిరూపించబడితే ఉద్యోగంనుండి తొలగించాలనీ అలా చేయనట్లయితే వారు తమ తప్పు తెలుసుకొని ప్రభుత్వానికి క్షమాపణ చెప్పుకొనేటట్లు చేయడమే కాకుండా వారిపై తగిన తగు తీసుకోవాలనీ ఉపసంఘం నిర్ణయించింది.

ఉద్యోగులను సమ్మెలో పాల్గొనాలని ప్రోత్సహించిన, పత్రికలకిచ్చిన వారిని వెంటనే పోలీసులకు అప్పగించాలని అన్ని ప్రభుత్వ శాఖలకు, మంత్రులకు ఆదేశాలివ్వాలని నిర్ణయించింది.

పని చేయగోరు లేదా అందుకు ప్రోత్సహించిన వారికి వ్యతిరేకంగా తర్యాత తీసుకోవలసిన చర్యలు ఏమిటో ఒకవేళ అధికారి ఒకవేళ తెలియాలి.

ఇంకా ఎలా తెలియాలి?

సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఒకనెల నోటీసు యిచ్చి తొలగించడం జరుగుతుంది.

ఇటీవల జారీచేసిన ఆర్డినెన్సుద్వారా అత్యవసర సర్వీసుల్లో నిలిచిపోవడం మేరకే పని చేయడం, ఎక్కువకాలం పనిచేయ నిరాకరించడం నేరంగా పరిగణించడానికి వస్తుంది.

పనులకు హాజరుకాకుండా సమ్మెలో పాల్గొన్నవారి సంఖ్య. అరెస్టు అయినవారి సంఖ్య ఇంకా పూర్తిగా తెలియలేదు. ఇంతవరకు 7000 మంది మాత్రం అరెస్టు చేయబడ్డారని సమాచారం అందింది.

కలకత్తా సమీపంలోని క

నిజలింగప్పకు హనుమంతయ్య సవాల్

బెంగళూరు, సెప్టెంబరు 22

ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య విధానంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు వివేకముంటే వున్నట్లయితే, నిజలింగప్ప ముఖ్య మంత్రిగా వున్నప్పుడుకొంతమంది మైసూరు తెలిసిన పార్లమెంటు సభ్యులు చేసిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించమని ఇతరులకు ఆదర్శంగా వుండాలనిందిగా పరిపాలనా సంస్కరణల కమిషన్ చైర్మన్ శ్రీ హనుమంతయ్య నిజలింగప్పను కోరాడు.

ప్రముఖ కాంగ్రెసు పార్టీ నాయకులు అస్తి పాస్తుల వివరాలను తెలియ చేయవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రకటించిన నమస్కారాలర్, శ్రీ నిజలింగప్పపై వచ్చిన ఆరోపణలను తొక్కివేసేందుకు మాత్రమే ఉపయోగపడిందని శ్రీ హనుమంతయ్య అన్నాడు. మైసూరు రాష్ట్రంలో 8 గురు ముఖ్య కాంగ్రెసు నాయకులు తమ ఆస్తి వివరాలను ప్రకటించలేదని, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యచేస్తూ శ్రీ హనుమంతయ్య పైవిధంగా అన్నాడు.

శ్రీ నిజలింగప్ప తన స్వంత వివరాలను మాత్రమే పరిశీలనకమిషన్ముందువుంచుతాడు. అయితే కొంతమంది పార్లమెంటు సభ్యులు శ్రీ నిజలింగప్పపై చేసిన ఆరోపణల విషయమై శ్రీ నిజలింగప్ప ఎటువంటి సమాధానాన్ని తెలియచేయలేదు అని శ్రీ హనుమంతయ్య ప్రత్యేక విశేషణం సమావేశంలో ప్రకటిస్తూ అన్నాడు.

నా స్వంత ఆర్థిక వివరాలపై ఇంతకు పూర్వమే రెండుసార్లు నేను ఎ. ఐ. సి. సి. కి తెలియచేశాను. ఈ విషయమై పరిశీలించదలచుకుంటే శ్రీ నిజలింగప్పకు ఎ.ఐ.సి.సి. కార్యాలయంలో పూర్తి వివరాలు లభిస్తాయి అని శ్రీ హనుమంతయ్య అన్నాడు. నాస్వంత ఆస్తి వివరాలను ప్రకటించేందుకు నాకు వ్యతిరేకించదలేదు శ్రీ హనుమంతయ్య అన్నాడు.

ఆస్తివివరాలను తెలియ చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నాకు ఒక జాబితాను పంపించాడు. ఈ విషయమై తన నిర్ణయంగురించి ముఖ్యమంత్రికి తెలియ చేశానని శ్రీ హనుమంతయ్య అన్నాడు.

బర్నాకు భారత్ రుణం ఢిల్లీలో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

ప్రభుత్వాల స్థాయిలో భారతదేశం బర్మాకివ్వగలిగిన రుణాల విషయమై భారత-బర్మా ప్రతినిధులమధ్య నిన్న ఇక్కడ మంత్రాంగం ప్రారంభమయింది.

బర్మా ప్రతినిధి వర్గానికి పాతీను, భారత ప్రతినిధి వర్గానికి వై. టి. సా నాయకత్వం వహిస్తున్నారు.

బర్మా ప్రతినిధివర్గం రాజధానిలో ఒక వారం రోజులపాటు ఉంటుందని, తర్వాత దేశంలోని అనర్థిదాయకమైన పారిశ్రామిక వాణిజ్య కేంద్రాలను దర్శిస్తుందని తెలుస్తోంది.

బందరులో బస్సుప్రమాదం

విజయవాడ, సెప్టెంబరు 22

బందరులో నిన్న ఒక బస్సు చెట్టుకు గుద్దుకొనగా ముగ్గురు వ్యక్తులు మరణించారు. 100 మంది గాయపడినారు. స్టీరింగ్‌పై డ్రైవరు కంట్రోలు పోవటంచే ఈ ప్రమాదం జరిగింది. గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్చారు. (వి.వి.)

కొయ్నాలో తిరిగి భూకంపం

హైదరాబాద్, సెప్టెంబరు 21

కొయ్నా ప్రాంతంలో నిన్న మధ్యాహ్నం జరిగిన భూకంపాన్ని ఇక్కడి జాతీయ భూగోళ పరిశోధనాలయం గుర్తించింది.

లయోలా కళాశాల వద్ద 200 పాకల పీకివేత

విజయవాడ, సెప్టెంబరు 22

ఇటీవల యిక్కడ లయోలా కళాశాల వెనుకవైపునున్న కొండ పోరంబోకు పేదలు వేసుకున్న దాదాపు 200 ఇండ్లను నేడు తెల్లవారుజామున అధికారులు దగ్గరుండి పోలీసులతో పీకివేయించారు. ఎలాంటి పరిహారము యివ్వలేదు. లయోలా కళాశాల అధికారులు తమ పలుకుబడిని ఉపయోగించి ఈ పనిగా చేసినట్లు తెలుస్తోంది.

నేటి ఉదయం ఐదింటకు పీకివేయడానికి ఆదేశాలు రావటంతో పోలీసుసేనకు పని అప్పచెప్పారు. పోలీసులు, రిజర్వుపోలీసులు రాగానే ఆక్రమణదారులు ప్రతిఘటించగా, పోలీసులు ఆక్రమణదారులపై లాఠీ దాడి చేశారు. క్రియకుల మోహనరావు, పోతరాజు అనే వ్యక్తులను అరెస్టుచేశారు.

వారం రోజుల క్రితం విజయవాడ పట్టణానికి చెందిన యింజనీరు పేదలు, రిక్షా కార్మికులు కొండను లయోలా కళాశాల వెనుకవైపున కొన్ని కొండ పోరంబోకు పాకలు వేసుకున్నారు. పాకలు వేసుకుంటున్న రోజుల నే కళాశాల అధికారులు తమ పలుకుబడిని వినియోగించి పోలీసులను పంపించారు. అయితే ఆక్రమణ దారులు ప్రతిఘటన మూలంగా తాత్కాలికంగా పీకివేత కార్యక్రమం ఆగిపోయింది.

తరువాత కళాశాల అధికారులు యింకా పైస్థాయిలో తమ పలుకుబడిని ఉపయోగించి నేడు పాకలను పీకివేయించారు. ఆ ప్రాంతంలో పాకలను పీకివేయడంతో పేదలంతా ఆక్రందన చేస్తున్నారు.

